# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం | 30 | జూలై | 2025 | పేజీలు: 7




6



# రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియ

అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

జైనథ్ లో రేషన్ కార్డులు పంపిణీ

పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా,

అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

6



# రేషన్ కార్డులతోనే సంక్షేమ పథకాలు ముడిపడి ఉన్నాయి

శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి

# మహిళల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ఎస్పీ అఖిల్ మహాజన్




6



## నాగమ్మా ! సల్లగా సూడమ్మా !

కిక్కరిసిన నాగమ్మ ఆలయాలు...పరవసించిపోయిన భక్తులు.

అత్యంత భక్తి శ్రద్దలతో నాగుల పంచమి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జులై 29 (ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లాలో నాగుల పంచమి పండుగను ఘనంగా జరుపుకున్నరు.ఉదయం నుంచే పిల్లలు పెద్దలు అందరూ తలంటు స్నానాలాచరించి, నూతన వస్త్రాలు ధరించి, పుట్టలు, ఆలయాల వద్దకు వెళ్లి పుట్టలలో నాగ దేవతకు ఇష్టమైన చలిమిడి, కొబ్బరికాయలు అరటిపళ్లను, పాలను పోసి పూజలు నిర్వహించారు. తమ కుటుంబాల్లోని పిల్లాపాపలను సల్లంగా ఉండేలా చూడాలని మొక్కుకున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని నగర్ పోచమ్మ ఆలయంలో కాలానీ వాసులే కాకుండ పట్టణంలోని భాగ్యనగర్ , రామ్ నగర్ ,సాగర్ కాలనీ , మంజులాపూర్ నుంచి భక్తులు అధికంగా వచ్చి భక్తి శ్రద్దలతో నాగమ్మ పుట్టకు పూజలు నిర్వహించుకున్నారు. జొన్న పేలాలు ,వేయించిన శనగలు ,అరటిపండ్లు పుట్టకు నైవేద్యంగా సమర్పించారు , అలాగే పుట్టపై పసుపు రాచిన ఐదుపోగుల దారాన్ని ఉంచి రక్షగా కట్టుకున్నట్లయితే ఆరోగ్యంగా ఉంటారని ప్రజల నమ్మకం ,అంతేకాకుండా పుట్టలో పోయగా మిగిలిన ఆవుపాలతో సోదరుల కండ్లు కడగటంకూడ సంప్రదాయమనీ అలా పాలతో కండ్లు కడిగితే ఆ సంవత్సరం వాళ్ళకు కండ్లకు సంబంధించిన వ్యాధులు రావని విశ్వసిస్తారు. అలాగే నిర్మల్ పట్టణ శివారులోని చిట్యాల్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి

మిగతా 2లో..

## నాగమ్మా ! సల్లగా సూడమ్మా !

(మొదటి పేజీ తరువాయి)





ఆలయంలో గల నాగమ్మ గుడిలో కూడ భక్తులు భారీగా చేరుకుని నాగ దేవతకు పూజలు చేసుకున్నారు. అక్కడికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ కమీటీ తగు ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రంలోని నందిగుండం దుర్గామ్మ ఆలయం వద్ద కూడ మహిళలు, పిల్లలు అత్యధికంగా పుట్టపూజలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణ దూపదీప నైవేద్యం ఆలయాల అద్యక్షులు పట్వారి గోపాలకృష్ణ జ్యోషి మాట్లాడుతూ మన హిందూ సనాతన ధర్మం చాలా గొప్పదనీ మనం కేవలం దేవతా విగ్రహాలనే కాకుండ ప్రకృతిలోని వృక్షాలను, పక్షులను, నదులను, భూమాతను, జంతువులను పూజిస్తామని, ఇలాంటి గొప్ప సంప్రధాయం మరే మతాలలో లేదని ఆయన అన్నారు. దానిలో బాగమే ఈ నాగులను పూజించడమని ఆయన తెలిపారు. ఈ రోజు పుట్టలకు పూజచేసి నాగులను కొలవటంతో ఎలాంటి నాగదో శాలైనా తొలగి పోయి పెళ్ళిళ్ళు కానివారికి శీఘ్ర వివాహాలు జరుగుతాయనీ, సత్సంతానం కలంగుతుందనీ, నాగదేవత అనుగ్రహం పరిపూర్ణంగా కలుగుతుందని గోపాలకృష్ణ జ్యోషి సూచించారు.

## పారిశుభ్రత పాటించాలి ప్రత్యేక అధికారి జీవరత్నం వెల్లడి




**ఖానాపూర్ జూలై 29 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలోని దిలావర్పూర్ గ్రామపంచాయతీ గ్రామంలో జిల్లా అధికారి ఖానాపూర్ మండల ప్రత్యేక అధికారి జీవరత్నం మంగళవారం సందర్శించారు గ్రామ పంచాయతీ రికార్డులతో పాటు గ్రామంలో పలు వీధులు సందర్శించి పారిశుభ్రత పాటించాలని అన్నారు వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని అనారోగ్యం పాలు కాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సునీత మండల పంచాయతీ అధికారి చిక్యాల రత్నాకర్ రావు గ్రామ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రేషన్ కార్డులు పంపిణీ చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**లక్ష్మణ చాంద, జూలై 29 (ప్రజాజ్యోతి):** మండలంలోని 18 గ్రామ పంచాయతీల లబ్ధిదారులకు 613 మందికి నూతన రేషన్ కార్డులను మండల కేంద్రంలోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు తప్పనిసరి అని రేషన్ కార్డుతో ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్తు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, తదితర పథకాలకు అర్హులని అన్నారు. ఇంకా రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరు రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్, జాయింట్ కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధ, బిజెపి నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు చిన్నయ్య, నాయకులు అడ్వాల రమేష్, జీవన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఓస రాజు, సురేష్, రాజేశ్వర్, పోశెట్టి, రవి, చంద్రమోహన్ రెడ్డి, రాజు కుమార్, గంగాధర్, ప్రవీణ్, వడ్డే శ్రీను, పాల్గొన్నారు.



# పశు వైద్య సేవలు సమర్థ వంతంగా సకాలంలో అందించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా జైనథ్ పశు వైద్యశాల ఆకస్మిక తనిఖీ

**ఆదిలాబాద్ బ్యూరో జులై 29, (ప్రజా జ్యోతి)** పశువులకు సకాలం లో వైద్యు లు సమర్థ వంతంగా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించా రు.మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా జైనథ్ మండలం లోని పశు వైద్య శాలను ఆక స్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కార్యాలయ పని తీరును, పశువైద్యుల హాజరు, ఔషధాల నిల్వలు, రోగ నిర్ధారణ పరికరాల వినియోగం, రికార్డ్ నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ, “ప్రభుత్వ పశువైద్య సేవలు





సమర్థంగా, సమయానికి అందుబాటులో ఉండాలని, రైతులు పశుపాలకు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని అన్నా రు. ఆసుపత్రి పరిసరాలను ప రిశీలించి పశువులకు ఎలా వై ద్యం చేస్తున్నారో ప్రత్యక్షంగా ప రిశీలించి, మండల పశు సంప ద వివరాలు, మందుల కొరత ఉందని తెలుసుకొని మందుల కొరత లేకుండ వారం రోజుల్లో అందుబాటులో ఉం చుతామ ని రైతులకు తెలిపారు. ఈ సం దర్భంగా పశు వైద్యశాల అధి కారుల పనితీరు ను అభి నం దించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ స్రవంతి, అసిస్టెంట్ కంపొండర్ ముజిద్ ఖాన్, ఎం పి ఓ మహేష్ పా ల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాల్లో అందుబాటులో ఉన్న ఎరువులను స్టాక్ బోర్డుల్లో ప్రదర్శించాలి



కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిది, జులై 29 , (ప్రజాజ్యోతి)** ఫర్టిలైజర్ దుకాణాల్లో అందుబాటులో ఉన్న ఎరువుల వివరాలన్నీ రైతులకు తెలిసేలా స్టాక్ బోర్డుల్లో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం మామడ మండలంలో గల గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా దుకాణానికి సంబంధించిన వివరాలు కంప్యూటర్లో పరిశీలించారు. క్రయ విక్రయాలకు సంబంధించి రసీదు పుస్తకాలను తనిఖీ చేశారు. దుకాణంలో అందుబాటులో ఉన్న యూరియా, ఎరువులు, ఇతర పురుగుల మందుల వివరాలను ఎరువుల దుకాణ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు గుర్తింపు పొందిన సంస్థలు తయారు చేసే నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులను మాత్రమే విక్రయించాలని పేర్కొన్నారు. రైతులకు వారు వేసిన పంటను బట్టి, భూసారాన్నిబట్టి తగిన మోతాదులో అవసరమైనన్ని ఎరువులను ఇవ్వాలన్నారు. జిల్లాలో తగినంత యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా, ఇతర ఎరువుల క్రయవిక్రయాలకు సంబంధించిన వివరాలన్నీ జాగ్రత్తగా పొందుపరచాలని సూచించారు. గడువు ముగిసిన పురుగుల మందులను ఎట్టి పరిస్థితుల్లో విక్రయించవద్దని తెలిపారు. ఈ తనిఖీలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# నూతన రేషన్ కార్డుల పంపిణీలో కాంగ్రెస్ నాయకుల ఆందోళన

**క్ష్మణచాంద, జూలై 29, (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో మంగళవారం రోజున రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్, ఆత్మ కమిటీ చైర్మన్ లను స్టేజ్ పైకి ఆహ్వానించకుండా నిర్మల్ శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డి అడ్డుపడుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ఒడ్నాల రాజేశ్వర్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికి రేషన్ కార్డులు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ఓర్వలేక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఇలా ప్రతీ కార్యక్రమంలో అడ్డ పడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటి చైర్మన్ సోమ భీం రెడ్డి, ఆత్మ



చైర్మన్ రాంరెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఓడ్నాల వై రాజేశ్వర్, అబ్బిడి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నారా గౌడ్, ఆత్మ డైరెక్టర్ లు సమ్మెట రవి, ఠాకూర్ కిరణ్, కాంగ్రెస్ మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఆయుర్వేదిక్ వైద్యంతో మోసగిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- 9 మంది పై ఆదిలాబాద్ లో ఇప్పటివరకు 8 కేసులు నమోదు, 8 మంది అరెస్టు
- ఆరు ద్విచక్ర వాహనాలు, 15 మొబైల్ ఫోన్స్, సిమ్ కార్డులు, నకిలీ ఆయుర్వేదిక్ మందులు స్వాధీనం
- ఆయుర్వేద వైద్యం పేరుతో అనారోగ్యం



**ఆదిలాబాద్ బ్యూరో జులై 29, (ప్రజా జ్యోతి)** నకిలీ ఆయుర్వేదిక్ వైద్యంతో మోసగిస్తున్న అంతర్రాష్ట్ర మూ ఠా సభ్యులను అరెస్టు చేసిన ట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ తెలిపారు. ఇప్పటివరకు ఆదిలాబాద్లో 9 మందిపై కేసు లు నమోదు చేసి ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ముఠా స భ్యుల వివరాలు ఇలా ఉన్నా యి కర్ణాటక రాష్ట్రంలోని గు ల్బర్గా కు చెందిన ఎ1.కుమార్ ఏ బాబా (పరారీ),ఎ2.శేఖర్ రెడ్‌లైన్,ఎ3.పెంద్రే కుమార్, ఏ4.గోలార్ సంతోష్, ఏ5.కొం డంగల్ అమ్రేశ్, ఎ6.గోలార్ ఆ నంద్, ఎ7.యలిగర్ హజ్రత్, ఎ8.నాగేష్,ఎ9.అనిల్ కుమార్ ముఠా సభ్యుల పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆదిలా బాద్ పట్టణంలో సాయి ఆయు ర్వేదిక్ మందుల దుకాణం పే రుతో ముఠా నిర్వహిస్తున్న అక్ర మాలపై ఆదిలాబాద్ జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పత్రికా సమావేశంలో వివరాల ను వెల్లడించారు. ఈ ముఠా చేసే మోసం ఈ ముఠా సభ్య లు విడివిడిగా విడిపోయి కొం దరు ఆదిలాబాద్ పట్టణంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు హాస్పి టల్స్ వద్ద, పలు సూపర్ మా ర్కెట్ల వద్ద అనారోగ్యంతో ఉన్న బాధితులను అందులో ము ఖ్యంగా చిన్నపిల్లలను మహిళ లను, వృద్ధులను గ్రహించి వా రిని సంప్రదించి తమ కుటుంబ సభ్యులకు సైతం ఇదేవిధంగా సమస్య ఉండేదని దానికి ఒక ఆయుర్వేద బాబా ద్వారా త మ సమస్యలకు అనారోగ్య స మస్యలు నయం అయి, పూర్తి ఆరోగ్యంగా పరిష్కారం లభిం చిందని తెలిపి వారి వద్దనుండి మొబైల్ నెంబర్లను సేకరించి కీ లక ప్రధాన సూత్రధారి అయిన ఎ1 కుమార్ ఏ బాబాలి కు అందజేయడం జరుగుతుందని తెలిపారు.తదుపరి సాయం త్రం ముఠా లో కీలక సభ్యుడైన కుమార్ ఏ బాబా వారికి ఫోన్ ద్వారా సంప్రదించి తాను ఒక ఆయుర్వేద వైద్యుడు నని వి వరాలను, సమస్యలను తెలు సుకొని ఈ సమస్యలకు పరి ష్కారం ఉందని నమ్మబలికి, త న యొక్క కుమారులను పం పిస్తానని చెప్పి ఆదిలాబాద్ లో ఉన్న తన ముఠా సభ్యులను వారి ఇంటికి పంపి ఇంట్లో ఉన్న వస్తువులతో ఒక మిశ్రమాన్ని తయారుచేసి ఈ మిశ్రమానికి మావల పోలీస్ స్టేషన్ పరిధిలో బాబా కు సంబంధించిన ఒక ఆయుర్వేదిక్ దుకాణంలో లభి స్తాయని నమ్మబలికి, వారిని వెంట పట్టుకొని ఐదు గ్రాము లు, 10 గ్రాములు సంబంధిం చిన నకిలీ మూలికలను, ఒక గ్రాము 5000 – 10000 చొప్పు న బాధితులకు అమ్మి, లక్షల లో దండుకోవడం మోసం చే యడం వీరి ముఠా చేస్తున్న అక్రమ దందా అని పేర్కొన్నా రు. వీరందరూ కర్ణాటక రా ష్ట్రానికి చెందినవారుగా తెలి పారు. వీరందరూ ఇదివరకే సూర్యాపేట, ఖమ్మం, సిద్దిపేట జిల్లాలలో ఇలాంటి మోసాలకు పాల్పడి ఇప్పుడు ఆదిలాబాద్ జిల్లాలో మోసాలకు పాల్పడ డం జరిగిందని తెలిపారు. త దుపరి ఇతర జిల్లాకు వెళ్లకుం డా జిల్లా పోలీసు యంత్రాంగం అడ్డగించి వారి అక్రమాలను బ ట్టబయలు చేసిందని తెలిపా రు. ప్రజలు ఇలాంటి బాబాల ను మూఢనమ్మకాలను నమ్మ కుండా గుర్తింపు పొందిన ప్రభు త్వ, ప్రైవేటు వైద్యులను సంప్ర దించి సరైన వైద్య చికిత్సను తీ సుకోవాలని సూచించారు. గుర్తింపు పొందిన ఆయుర్వేదిక్ వైద్యం ద్వారా చికిత్సను పొం దాలని ఇలాంటి మందులను వాడటం వల్ల తమ ఆరోగ్యం మరింత చెడిపోయి అనారోగ్య బారిన పడతారని విషయాన్ని గ్రహించాలని సూచించారు.ఈ ముఠా సభ్యులపై ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఐదు కేసులు, టూ టౌన్ లో ఒకటి, మావలాలో రెండు కేసు లు నమోదు అయ్యాయని, తె లిపారు.



వీరందరిపై బిఎన్ ఎస్ 318(4), 316 తో కేసు నమో దు అయిందని తెలిపారు.ఈ ముఠా సభ్యులను మంగళ వారం ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో 8 మందిని పట్టుకొని అరెస్టు చే యడం జరిగిందని జిల్లా ఎస్పీ వివరించారు. ఈ ముఠా సభ్య లలో కీలక నిందితుడి పట్టుకో వడానికి ప్రత్యేక బృందం ఏర్పా టు చేయడం జరిగిందని తెలి పారు. ఈ కీలక నిందితుడు వీరందరికీ నకిలీ పేర్లతో మొబై ల్ ఫోన్ లను, సిమ్ కార్డులను అందజేయడం జరుగుతుంద ని, తదుపరి ఈ మొబైల్ ఫోన్ లను సిమ్ములను నాశనం చే యడం జరుగుతుందని తెలి పారు. కలిసికట్టుగా ప్రజలను మోసగించి సంపాదించిన డ బ్బులను వారందరూ పంచు కునేవారుగా తెలియజేశారు. ఈ ముఠా సభ్యులను చాకచ క్యంగా పట్టుకున్న ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, ఎస్సై నాగనాథ్ లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినం దించారు.ఈ సమావేశంలో ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రా వు, కె స్వామి, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# సోయంను సన్మా నించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 29, (ప్రజా జ్యోతి)** మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సో యం బాపూరావుని మంగళ వారం ఆదిలాబాద్ మాజీ ము న్సిపల్ వైస్ చేర్మెన్ జహీర్ రం జాని ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొ న్నారు. ఆదిలాబాద్ పట్టణం లోని తన నివాసంలో మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులుగా నియమి తులైన సందర్భంగా సోయం బాపూరావుని ఆదిలాబాద్ మాజీ మున్సిపల్ వైస్ చేర్మెన్ జహీర్ రంజాని, టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛ ము అందజేసి, శాలువాతో స న్మానించారు. నూతనంగా రా జ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అ ధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసినందుకు మిఠాయిలు తిని పించి శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా మాజీ ఎం పీ, రాజ్ గోండ్ సేవ సమితి రా ష్ట్ర అధ్యక్షులు సోయంబాపూ రావు మాట్లాడుతూ రాజ్ గోం డ్ సేవా సమితి అటు ప్రభు త్వానికి వారధిగా ఉంటూ ప్ర జల సమస్యలు ప్రభుత్వం దృ ష్టికి తీసుకెళ్లి పరిష్కరించే వి ధంగా చర్యలు తీసుకుంటామ న్నారు. పట్టణంలో ఏ వైనా స మస్యలు ఉంటె తన దృష్టికి తీ సుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమస్యలు వివ రించి పరిష్కరిస్తానని హామీ ఇ చ్చారు. ఈ కార్యక్రమంలో ఆది లాబాద్ మున్సిపల్ వైస్ చేర్మె న్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు ఖి జార్ పా షా, జిల్లా మహిళా ఉపాధ్యక్షు రాలు సోనియా మంథాని, హా కిం , తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కోడి గుడ్లు సరఫరా కోసం వేసిన టెండర్ దస్తావేజులు పరిశీలన



**ఆదిలాబాద్ బ్యూరో జులై 29, (ప్రజా జ్యోతి)** మంగళవారం జిల్లా కలెక్టర్ రా జర్షి షా తన ఛాంబర్ లో జిల్లా లో ఉన్న వివిధ సంక్షేమ శాఖ ల వసతి గృహాలు, అంగన్వా డి కేంద్రాలు, రెసిడెన్షియల్ పా ఠశాలలు, కళాశాలలకు గుడ్లు సరఫరా చేసేందుకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న టెండ ర్ దారుల యొక్క పౌల్ట్రీ ఫాం సంబంధిత దస్తావేజులు పరి శీలించినట్లు జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా తెలిపారు. నలుగురు పౌ ల్ట్రీ ఫాం యజమానులు జిల్లా లో ప్రభుత్వం పాఠశాలలు, కళాశాల లకు సరఫరా చేసేం దుకు ఈ టెండర్ లు దాఖలు చేయడం జరిగిందని జిల్లా కలె క్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ టెండర్ దస్తావేజులు పరిశీలన లో జిల్లా అధికారులు బి. సునీ త, మిల్కా, మనోహర్ , రాజ లింగు పాల్గొన్నా రు.

# అర్హులైన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు హాజరు కావాలి

*ప్రవంతి, ప్రిన్సిపాల్ టీజీఎస్డబ్ల్యూఆర్జేసీ చెన్నూరు*



**చెన్నూరు, జులై 29 (ప్రజాజ్యోతి)** ఈ నెల 31న చెన్నూరు తెలంగాణ సంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో నిర్వహించబోయే స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రవంతి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 17, బైపిసిలో 7 సీట్లు ఖాళీగా ఉండగా పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన బాలికలు 31వ తేదీన ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలని కౌన్సెలింగ్ నిర్వహించి అర్హులను రిజర్వేషన్ ఆధారంగా ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేస్తామని ప్రిన్సిపల్ ప్రవంతి పేర్కొన్నారు.

# 31న ఇచ్చోడ సాంఘిక సంక్షే మ కళాశాలలో స్పాట్ అడ్మిష న్స్

*ప్రిన్సిపాల్ వినోద్ సౌద*

**ఇచ్చోడ రూరల్,జులై 29 ( ప్రజాజ్యోతి )** అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ (ఎస్ సి) గురుకుల క ళాశాలలో మిగిలిన సీట్ల కు ఈ నెల 31న స్పాట్ అడ్మిషన్ లు నిర్వహించబడుతుందని ప్రిన్సి పాల్ వినోద్ సౌదా ఒక ప్రకటన లో తెలిపారు. పదవ తరగతి ఒకే విడతలో పాసైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ల తో కుల, ఆదాయం దృవ పత్రాలతో నేరుగా హాజరు కావాలని కోరారు. కళాశాలలోని ఎంపీసీ, బీపీసీలో మిగిలిన సీట్ల ను భర్తీ చేయడం జరుగుతుం దని తెలిపారు. అసక్తి గల విద్యార్థులు ఉదయం 9 గంటల నుంచి ఒంటిగంట వరకు దర ఖాస్తులు చేసుకోవాలన్నారు. అనంతరం ఒంటిగంట నుండి రెండు గంటలు మధ్యాహ్నం వరకు స్పాట్ లిస్టును పెట్టడం జరుగుతుందని ప్రిన్సిపాల్ వినోద్ సౌద వివరించారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**లక్ష్మణ చాంద, జూలై 29 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో మంగళ వారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నాగుల పంచమి సందర్భంగా ఉదయాన్నే పిల్లలు పెద్దలు నూతన వస్త్రాలను ధరించి శివాలయాలు, నాగదేవత ఆలయాల వద్దకు వెళ్లి నాగదేవతకు పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు. నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి నాగదేవతకు పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## లైసెన్స్ సర్వేయర్ శిక్షణార్థుల ప్రాక్టికల్ పరీక్షల పరిశీలించిన కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో జులై 29, (ప్రజా జ్యోతి)** జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ శిక్షణలో భాగంగా రెండు రోజు ల పాటు నిర్వహిస్తున్న ప్రాక్టికల్ పరీక్షలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ఏరో డ్రాం మైదానంలో సందర్శించి, శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణకు హాజరై న 155 మంది అభ్యర్థులను రెండు బృందాలుగా విభజించి, ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. అభ్యర్థులు భవిష్యత్తులో నాణ్యమైన సర్వే సేవలు అందించేలా శిక్షణా విధానం రూపొందించబడిందని ఆయన పేర్కొన్నారు. ప్రయో జనదాయకమైన, ప్రయోగా త్మకంగా ఉండేలా శిక్షణ ప్రణా ళిక రూపొందించబడిందని కలెక్టర్ పేర్కొంటూ, శిక్షణార్థు లు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత శిక్ష ణాధికారులు, టెక్నికల్ స్టాఫ్, ఇతర అధికారులు కలెక్టర్‌ను శిక్షణా కార్యక్రమ వివరాలపై వివరించారు.

## బదిలీ పై వెల్తున్న ఇందిరా క్రాం తి పథం (ఐకెపి) ఏపిఎం కు ఘణంగా సన్మానం



**సిరికొండ, జులై 29, (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల సమైక్య ఏపీఎంగా విధులు నిర్వహిస్తూ బదిలీపై అదిలాబాద్ హెడ్ ఆ ఫీస్ కి వెళ్తున్న సందర్భంగా సి రికొండ మండల కేంద్రంలోని మహిళా సమైక్య కార్యాలయంలో మంగళ వారం ఘణం గా సన్మానించి సత్కరించారు. మండలంలో ఉన్న వివిధ ప్రభు త్వ శాఖల అధికారులు ఏపి ఎం ని శాలువాలతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో మం డల తహసిల్దార్ తుకారాం, డిప్యూటీ తహసిల్దార్ ఉపేందర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మే నేజర్ భుక్యా నరేష్, మండల విద్యాధికారి సునీల్, మండల రేషన్ డీలర్ అధ్యక్షుడు ఆనం దరావు, మండల సమైక్య అ ధ్యక్షురాలు లక్ష్మి, ఉపాధ్యక్షు రాలు రజిత, సీసీ లక్ష్మణ్, వివో ఏ దత్తు, మండల సమైక్య అ కౌంటెంట్ జాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపిఎం చేసిన సేవలను కొని యాడారు. బదిలీ పై వెల్తున్న ప్రాంతంలో కూడా సంస్థ కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రా వాలని కోరారు.

## రోడ్డు మరమ్మత్తు చేయించిన సీఐ ప్రభాకర్

**నార్నూర్ జులై 29(ప్రజా జ్యోతి)** గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు నార్నూర్ మండలం గంగాపూర్ నుండి తాడిహత్నూర్ మధ్యలో ఉన్న రోడ్డు బ్రిడ్జి చుట్టూ పక్కల గుంతలు పడి వర్షపు నిరు ఆగి ఉండటం వలన మరియు రోడ్డు గుంతలు అవ్వటం వలన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు . విషయం తెలుసుకున్న నార్నూర్ సిఐ. ప్రభాకర్ ప్రాంత ప్రదేశానికి కి వెళ్లి దగ్గరా ఉండి జెసిబి ద్వారా మట్టి మొరం పోపించి గుంతలు లేకుండా రోడ్డు బాగు చెపించినారు. విషయం పై సర్వత్ర ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.



# నాగోబాను దర్శించుకున్న ఎస్పీ అఖిల్ మహాజన్





### ఎస్పీని సన్మానించిన ఆలయ ధర్మకర్తలు

**ఆదిలాబాద్ బ్యూరో జులై 29, (ప్రజా జ్యోతి)** నాగుల పంచము సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని సుప్ర సి ద్ధ ఆదివాసి దైవ క్షేత్రం నాగోబా ఆలయాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సందర్శిం చారు. పర్వదినం పురస్కరిం చుకొని భక్తుల రాక ఎక్కువగా ఉన్న గర్జన జిల్లా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరిగింద ని తెలిపారు. మొదటగా ఆల య ధర్మకర్తలు, కమిటీ సభ్యు లు ఆదివాసి పద్ధతిలో జిల్లా ఎ స్పీకి ఆహ్వానం పలికారు. తదు పరి జిల్లా ఎస్పీ, ఉట్నూరు ఎ ఎస్పీ నాగోబా ఆలయంలో ప్ర త్యేక పూజలు నిర్వహించారు. పూజ ఈ కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీకి, ఉట్నూరు ఏ ఎ స్పీకి శాలువాతో సత్కరించారు తదుపరి బందోబస్తు నిర్వహి స్తున్న అధికారులతో జిల్లా ఎ స్పీ జాతర లో తిరిగి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎ లాంటి అవాంఛనీయ సంఘట నలు చేసుకోకుండా చర్యలు చే పట్టాలని ఆదేశించారు. బందో బస్తు ప్రజలు పూర్తిగా భక్తులు వెళ్లిపోయేంతవరకు ఉంటుంద ని ఎలాంటి సహాయం కైనా డ యిల్ 100 కు సంప్రదించాల ని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఉట్నూరు ఎఎస్పీ కా జల్ సింగ్ ఐపీఎస్, ఉట్నూర్ సీఐ ఎం ప్రభాకర్, ఇంద్రవెల్లి ఎస్ఐ సాయన్న, ఎస్ఐ మ నో హర్ సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

## కడం ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాల సందర్శన

### ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల

**ఖానాపూర్ జూలై 29( ప్రజా జ్యోతి )** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు నేపద్యంలో ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాలను మంగళవారం జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల పరిశీలించారు వరద ప్రవాహం పెరుగుతున్న దృశ్య నీటిపారుదల అధికారులతో మాట్లాడి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకుంటూ పోలీస్ సిబ్బంది తో మమేక అవ్వాలని ఎస్పీ సూచించారు. కడం పరివాహక ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు కాల్వలను దాటేందుకు ప్రయత్నించరాదని వీటిని సందర్శించడానికి ప్రజలు వెళితే ప్రమాదానికి గురి అవుతున్న దృశ్య ప్రజలు జలాశయాల సందర్శనకు వెళ్లరాదన్నారు వ్యవసాయ పనుల్లో రైతుల సైతం జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ భూముల్లో పడిపోయిన విద్యుత్తు తీగలను గమనించాలన్నారు అత్యవసర సమయంలో డయల్ 100 కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ కు సెల్ నెంబర్ 87126 59555కు సంప్రదించాలని కోరారు.



## రాష్ట్రస్థాయికి ఎంపిక



**నార్నూర్ జులై 29(ప్రజాజ్యోతి)** నార్నూర్ మండల కేంద్ర లోని తడిహడప్నూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన రాథోడ్ అర్జున్ 10వ తరగతి విద్యార్థి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయి పోటీల్లో రెండవ స్థానాన్ని దక్కించుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు ఎంపికైన సందర్భంగా అర్జున్ ను పిడి రవీందర్ రాథోడ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాథోడ్ బలిరాం మరియు ఉపాధ్యాయులు కవనకోకిల బంకట్ లాల్, సంజు జాధవ్, కంప్యూటర్ ఐసిటీ కాంబ్లే మిలింద్‌లు వారిని అభినందించే శుభాకాంక్షలు తెలిపారు.

# ఖానాపూర్‌లో ఘనంగా నాగపంచమి

**ఖానాపూర్ జూలై 29 (ప్రజా జ్యోతి )** హైందవ సాంప్రదాయాల్లో మహిళలకు అత్యంత ప్రీతిపాత్రమైన పండగల్లో నాగ పంచమి (నాగుల చవితి) ఒకటి నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల పల్లె గ్రామాల్లో సైతం పండగ సందర్భంగా నాగుపాము పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ కుటుంబాల్లో కల దోషాలు తొలగించాలని మహిళలు కోరుకున్నారు ఈ సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని పంచముఖ హనుమాన్ చౌరస్తాలో గోల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంఅటవీ ప్రాంతంలో గల నాగశేషుని పుట్ట మస్కాపూర్ శివారులోని గంగాయిపేట శివాలయ ప్రాంతంలో మండలంలోని దిలావర్పూర్ ప్రాంతంలోని బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణం బీర్ నంది సోమార్పేట్ నిర్వచింతల్ లోని రాజరాజేశ్వర ఆలయ ప్రాంగణం కడెం మండలంలోని రామాలయ ప్రాంగణం దస్రబాద్ మండలంలోని గోడిసెరాల రాజరాజేశ్వర ఆలయ ప్రాంగణం పెంబి మండలంలోని శెట్టిపల్లి ప్రాంతంలో నాగ దేవత పుట్టలకు మహిళలు తండోపతండాలుగా సాంప్రదాయ నూతన పట్టు వస్త్రాలతో మంగళహారతులతో పాలు పోసి దాని తోపాటు చనిగేలు జొన్న పేలాలు పుట్టపై చల్లి పసుపు కుంకుమ పుష్పాలను సాంబ్రాణి వెలిగించి మొక్కు తీర్చుకొని పుట్ట మీది పేలాలను తీసుకురావడం ఆనవాయితీ అనంతరం ఆయా గృహాల్లో ఆడబిడ్డలు పాలతో సోదర బాంధవ్యాంతోపాటు మగవాళ్లకు పుట్ట మీద పాలతో కళ్ళు కడిగి పుట్ట మీది ప్యాలాలను ప్రసాదంగా ఇస్తారు దీంతో వారి ఆయురారోగ్యాలు కళ్ళల్లో వెలుగు నింపు తాయని నమ్మకం



హైందవ సాంప్రదాయ ఆడపిల్లల్లో స్వప్న గృహ పెళ్లిళ్లు కానీ ఆడమగా పిల్లలకు నాగదోషాలు ఈ ప్రత్యేక నాగ పంచమి రోజు పుట్టలో పాలు పోసి జొన్న పేలల నైవేద్యం సమర్పిస్తే తొలగిపోతాయన్న నమ్మకం పురాతన సాంప్రదాయంగా ఉంది ఈ మేరకు ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ ఇంద్రవెల్లి ఉట్నూర్ జన్నారం సిర్పూర్ యు మండలాల్లోని అన్ని గ్రామాల్లో అత్యంత వైభవంగా జరిగే ఈ పండగ ముఖ్యంగా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ నాగోబా దేవాలయాల్లో ఆదివాసులు గ్రామాల్లోని గృహ నాగ దోషాలను పారద్రోలా డానికి ప్రత్యేక పూజలు నాగదేవతకు చేస్తారు.

# కేసీఆర్ సారే ముఖ్యమంత్రి కావాలంటున్న పల్లెలు


- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి
- ప్రజల్లో కేసీఆర్ పై మరింత అభిమానం పెరిగింది
- అబద్దాల హామీలతో అధికారం లో వచ్చిన పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పడానికి రెడీగా ఉన్నారు
- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 29, (ప్రజా జ్యోతి)** కెసిఆర్ సారే మళ్ళీ ముఖ్య మంత్రి కావాలని పల్లె జనం కో రుకుంటున్నారని, వచ్చే ఎన్ని కల్లో బిఆర్ ఎస్ పార్టీ గెలుపు తథ్యమని బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ స్పష్టం చేశారు.మం గళవారం భీంపూర్ మండలం లోని వడ్గాం, డబ్బకుచ్చి, లక్ష్మీ పూర్ గ్రామనికి చెందిన 100 మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి బి ఆర్ఎస్ పార్టీ లో చే రారు. ఈ మేరకు చేరిన నాయ కులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కండువా కప్పి పార్టీ లో సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఏ పల్లెకు వెళ్లినా ఏ వాడకు వెళ్ళినా మళ్ళీ కేసీఆర్ సారే కావాలి, మళ్ళీ ముఖ్య మంత్రి అయి రావాలి అని కో రుకుంటున్నారని, మాకు సమ యానికి రైతు బంధు వేయాలి అని అంటున్నారని అన్నారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్ని కలు జరుగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు,కార్యకర్త లు స్థానిక సంస్థలు కోసం సిద్ధం కా వాలని, స్థానిక సంస్థల ఎన్నిక ల నోటిఫికేషన్ ఎప్పుడైనా రా వచ్చు, అబద్ధపు హామీలతో అ ధికారంలో వచ్చిన కాంగ్రెస్ పా ర్టీ నాయకులు ప్రజలే బుద్ధి చె ప్తారు అని అన్నారు. రబ్బీ పం ట రైతు బందు ముంచిన ఘన త కాంగ్రెస్ పార్టీదే కనీసం 40 % మంది రైతులకు కూడా రు ణమాపి చేయలేదు అని అ న్నారు. కేసీఆర్ కాళ్ళు మొక్కి పదవి తేచ్చుకున్న నాయకులు కూడా ఈ రోజు కేసీఆర్ మీద విమర్శలు చేస్తున్నారని అన్నా రు. గ్రామంలో తమ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్ ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ ప్రారంబించారు.అనంతరం మాజీ ఎంపీటీసీ తొడసం అ మృత్ రావ్ ని పరామర్శించి ఆ రోగ్య పరిస్థితి అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్య కర్తలు అభిమానులు తదితరు లు పాల్గొన్నారు.

# న్యాయస్థానం ముందు లొంగి పోయిన బెదిరింపుల కేసులో నిందితుడు రోహిత్ షిండే

## ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్




**ఆదిలాబాద్ బ్యూరో, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ లో ఎగ్జిబిషన్ యజ మానిని బెదిరించి డబ్బులు వ సూలు చేసిన కేసు లో ప్రధాన నిందితుడు గా ఉన్న రోహిత్ షిండే మంగళవారం జిల్లా న్యా యమూర్తి ముందు లొంగి పో యాడని ఆదిలా బాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలియజేశారు. ఇతనిపై తాం సి, నేరడిగొండ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అయిన విషయం తెలిసినదే. ఇతను గత సంవత్సరం జరిగిన ఎగ్జి బిషన్ యజమానిని బెదిరించిన కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న విషయాన్ని తెలిపారు. పై కేసులో ఇతనిపై ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో 308 (2), 351 (2) బి.ఎన్.ఎస్ లతో క్రైమ్ నెంబర్ 436 లో ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో నిందితుడు గా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. పట్టణంలో ఎవరైనా బెదిరింపులకు లేదా బ్లాక్మెయిలింగ్ కు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ, వారి బాధితులు ఎవరైనా ఉన్నా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని నిర్భయంగా సంప్రదించాలని, పోలీసులు ఎల్లవేళలా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తుందని బాధితులకు తక్షణ అందజేస్తుందని వివరించారు. జిల్లా న్యాయమూర్తి గారు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ కేటాయించగా జిల్లా జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు.

# ఖానాపూర్ సర్వోదయ సంకల్ప పాదయాత్ర విజయవంతం చేయాలి

## రాసమళ్ళ అశోక్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్



**ఖానాపూర్ జూలై 29( ప్రజా జ్యోతి )** ఉమ్మడి జిల్లాతో పాటు ఖానాపూర్ నియోజకవర్గం లో ఆగస్టు3,4 తేదీల్లో జరిగే మీనాక్షి నటరాజన్ పాదయాత్ర శ్రమదానం కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాస మల్ల అశోక్ ప్రకటనలో కోరారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పి సి సి మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జులై 31 నుండి రంగారెడ్డి పరిగి లో ప్రారంభం కానున్న పాదయాత్ర శ్రమదానం చేయాలనే దానికి సర్వోదయ సంకల్ప పాదయాత్ర తో ప్రజల వద్దకు కాంగ్రెస్ కార్యక్రమం చేస్తుందని దీనికి సంబందించిన విషయాల గురించి ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారని అన్నారు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం మండల్ కమిటీ ఏర్పాటు నామినేటెడ్ పదవుల పై సమీక్ష నిర్వహించారని అదే విధంగా ఖానాపూర్ లో సర్వోదయా సంకల్ప పాదయాత్ర తోపాటు శ్రమదానం కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు ఉమ్మడి జిల్లా పాదయాత్రలో పాల్గొనే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు కనుక ఎమ్మెల్యే పోజు పటేల్ సూచించారని ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజా ప్రభుత్వం పాదయాత్ర ఖానాపూర్లో విజయవంతం చేయాలని కోరారు.

# ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**నార్నూర్ జులై 29(ప్రజా జ్యోతి)** నాగుల పంచమి వేడుకలను బుధవారం భక్తులు మరియు ఆశ్రమం ఉపాధ్యాయుల బృందం ప్రధానోపాధ్యాయులు రాథోడ్ బలిరామ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. నార్నూర్ మండలంలోని తడిహడప్నూర్ స్థానిక ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వెలిసిన పుట్ట వద్ద భక్తులు పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుంప్ర తనజీ, పవర్ బలిరామ్,దీప్ సింగ్,నగోరవ్,రాథోడ్ శ్రీనివాస్,కవనకోకిల బంకట్ లాల్, పవర్ విజయ్, పీడీ రవీందర్ రాథోడ్,టిపిటి సంజు, వార్డెన్ ఆడే ఆశిష్, కంప్యూటర్ ఐసిటి మిలింద్ కంబ్లే, సిఆర్టిలు వసంత,దీపాక్షి బోధ నేతర సిబ్బంది మంసింగ్, సురేష్, జంగులు ఉన్నారు.

# స్నేహం పేరుతో కుచ్చుటోపి

## ఇచ్చోడ సిఐ బండారి రాజు

## ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు



**ఇచ్చోడ రూరల్, జులై 29, (ప్రజా జ్యోతి)** స్నేహం పేరుతో తోటి స్నేహి తుల వద్ద లక్షలాది రూపాయ లు తీసుకొని కు కుచ్చుటోపి వేసి పరారైన ఓ నిందితుని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇచ్చోడ సీఐ బం డారి రాజు తెలిపారు. గత 27 న ఇచ్చోడ కు చెందిన బాధితు డు అక్కన పెల్లి శివకుమార్ అనే వ్యక్తి పోలీస్ స్టేషన్ కి ఫి ర్యాదు ప్రకారం తన యొక్క మిత్రుడు అయినటువంటి చెన్నపవర్ అభిషేక్ ఇచ్చోడ అనునతను డైరీ ఫాం పెడుతు న్నానని స్నేహం పేరుతో తన వద్ద మొత్తం 4,50,000/-రూ పాయలు తీసుకొని, తనకు డ బ్బులు ఇవ్వకుండా ఎక్కడికో పారిపోయాడని ఆ తర్వాత తెలుసుకొగా నిందితుడు దా దాపు 20 మంది వద్ద ఇలాగే న మ్మించి దాదాపు 32 లక్షల రూపాయలు వసూలు చేసు కొని మోసగించి నాడని తెలిసిందని, అతనిపై చీటింగ్ కేసు నమోదు చేసి నిందితుని కొర కు గాలిస్తున్నామని సిఐ బం డారి రాజు తెలిపారు.ఇచ్చోడ సిఐ బి రాజు ఇంకా ఎవరైనా మోసగింపబడిన వ్యక్తులు ఉ న్నట్లయితే ఇచ్చోడ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు ఇవ్వ వలసిందిగా తెలిపారు.

# నాగోబా ఆలయాన్ని దర్శించుకున్న సోయం బాపూ రావు





**ఆదిలాబాద్ బ్యూరో జులై 29, (ప్రజా జ్యోతి)** రాష్టం లోనే ప్రసిద్ధి గాంచిన ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ గ్రామంలో కొలువై ఉన్న అతి పురాతన నాగోబా ఆలయాన్ని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సో యం బాపూరావు దర్శించుకు న్నారు. ముందుగా ఆలయాని కి చేరుకున్న మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్య క్షుడు సోయం బాపూరావు ని ఆలయ కమిటీ సభ్యులు, అ ర్చకులు ఘనస్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. పూజ కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు, కమిటీ స భ్యులు శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. తదనంతరం మాజీ ఎంపీ, రా జ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అ ధ్యక్షుడు సోయం బాపూరావు మాట్లాడుతూ రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా ప్ర మాణ స్వీకారం చేసి మొట్ట మొదటి సారిగా నాగోబాను ద ర్శించుకున్నానని, ఆ నాగోబా ఆశీస్సులతో ప్రజలందరూ సు ఖశాంతులు, ఆయురారోగ్యాల తో ఉండాలన్నారు. రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎంపీ వెంట ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ మెస్రం వెంకట్ రావు, మెస్రం నాగనాథ్, శేఖర్ బాబు, తది తరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన



**బజార్ హత్నూర్ , జూలై 29 (ప్రజాజ్యోతి):** బజార్ హత్నూర్ పి ఎచ్ సి పరిధిలో గల గిర్నూర్ గ్రామంలో మంగళవారం బజార్ హత్నూర్ డాక్టర్ కుర్సెంగే భీంరావ్ అద్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అక్కడి జనానికి వైద్య చికిత్సలు అందించారు. వాన కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులైన మలేరియా, టైపాయిడ్, డయేరియా పట్ల జాగ్రత్తగాఉండాలని, పరిసరాల శు భ్రత, వ్యక్తి గత శుభ్రతలు పాటించి ఆరోగ్యం కాపాడు కోవాలని వ్యాధులు, వాటిలక్షణాలు, తీసుకోవల్సిన శ్రద్ధ, జాగ్రత్తలను రోగులకు వైద్యులు అవగాహన కల్పించారు. వైద్య శిబిరంకు వచ్చిన రోగులకు బీపీ, షుగర్, జ్వరం, తదితర రోగాలకు పరీక్షలు చేసి తగు మందులు, మాత్రలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో డాక్టర్ భీంరావ్, హెల్త్ అసిస్టెంట్ శంకర్,ఆరోగ్య కార్యకర్తలు అనిత,కళ్యాణి, ఆశా కార్యకర్తలు దృపత, సునీత, గంగామణి, పాల్గొన్నారు.

# మహిళల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- రాబోయే ఎన్నికలకు ప్రతి ఒక్క రు పూర్తి సంసిద్ధంగా ఉండాలి
- పోలీస్ స్టేషన్ వర్టికల్స్ ను కచ్చితంగా అమలు చేయాలి
- రాత్రి సమయాలలో మరింత పటిష్టంగా గస్తీ నిర్వహిస్తూ నే రాల నియంత్రణ చేయాలి
- గంజాయి, పేకాట, మట్కా ఇ లాంటివి జరగకుండా గట్టి చ ర్యలు చేపట్టాలి
- ఉమెన్ పోలీస్ స్టేషన్, ఆదిలా బాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ ల ఆకస్మిక పరిశీలించిన



**ఆదిలాబాద్ బ్యూరో జులై 29, (ప్రజా జ్యోతి)** పట్టణంలో నేరాల అదుపుల కు పటిష్ట మైన చర్యలు చేపడుతూ గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి కార్యకలాపాలు జరగ కుండా పర్యవేక్షించాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ తెలియజేశా రు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని ఉమెన్ పోలీస్ స్టే షన్, ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మికం గా జిల్లా ఎస్పీ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భం గా సిబ్బందిని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యా దుదారుల సమస్యలను పరి ష్కరించే దిశగా త్వరితగతిన సిబ్బందిని కేటాయించి బాధి తులకు తగ న్యాయం చేయా లని సూచించారు. పోలీస్ స్టేష న్ పరిసరాలను పరిశీలించి ప రిశు భ్రతతో ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డుల నిర్వహణ ఎప్పటి క ప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాల న్నారు. ముఖ్యంగా మహిళల పట్ల వారి ఫిర్యాదుల పట్ల ప్ర త్యేక శ్రద్ధ వహిస్తూ మహిళా ఫి ర్యాదుదారులకు న్యాయం జరి గే విధంగా సున్నితమైన అంశా లను జాగ్రత్తగా వ్యవహరిస్తూ ఉండాలని సూచించారు. మ హిళల పట్ల ప్రత్యేకంగా మహి ళా పోలీస్ స్టేషన్ ఉన్నందున ఎలాంటి భార్యాభర్తల సమస్య లు ఉన్న వారిని పరిష్కరించే దిశగా బాధితులకు న్యాయం చేసే దిశగా తగు చర్యలను చే పట్టాలన్నారు. త్వరలో రాను న్న ఎన్నికలకు ప్రతి ఒక్కరు పూర్తి సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి వార్డుకు పో లీసు అధికారిని కేటాయించి వి పిఓ విధానాన్ని అమలు చే యాలన్నారు. ముఖ్యంగా ప ట్టణంలో ఓపెన్ డ్రింకింగ్ జరగ కుండా గస్తీ నిర్వహించాలన్నా రు. పోలీస్ స్టేషన్ లో ఉన్న బ్లూ కోర్ట్, డయల్ హండ్రెడ్, స్టేషన్ రైటర్స్, సెక్షన్ ఇంచార్జ్, ఫైవ్ ఎస్, పెట్రో కార్, రిసెప్షన్ లాంటి వర్టికల్స్ను కచ్చితంగా అమలు చేయాలని సూచించా రు. రాత్రి సమయాలలో గస్తీ ని ర్వహిస్తున్న సమయంలో ఆది లాబాద్ పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ని ఘా ఏర్పాటు చేయాలన్నారు. ఆదిలాబాద్ పట్టణంలో గంజా యి, మట్కా, పేకాట లాంటి అ సాంఘిక కార్యకలాపాలు జరగ కుండా పర్యవేక్షించాలి అన్నా రు. రాత్రి సమయాలలో మరిం త పటిష్టంగా గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరాల అదుపున కు కృషి చేయాలన్నారు. సా యంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహి స్తూ రోడ్డు ప్రమాదాలను అరిక ట్టాలన్నారు. ముఖ్యంగా కేసు ల దర్యాప్తునందు నాణ్యత ప్ర మాణాలు పాటిస్తూ సరైన స మయంలో దర్యాప్తు చేసి కోర్టు ల నందు చార్జిషీటు దాఖలు చే సినప్పుడు బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని తెలి పారు. దీర్ఘ కాలికంగా పెండింగ్ లో ఉన్న కేసుల పట్ల ప్రత్యేక శ్ర ద్ధ వహిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డి ఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఆదిలా బాద్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ సి హెచ్ కరుణాకర్ రావు, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియ

**అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు**

**జైనథ్ లో రేషన్ కార్డులు పంపిణీ**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో, జులై 29, (ప్రజా జ్యోతి)**అర్హులైన పేదలకు అందజేస్తు న్న రేషన్ కార్డులు పంపిణీ ని రంతర ప్రక్రియ అని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.ఆహార భద్రత కార్డుల పంపిణీ లో భాగంగా మంగళవారం జైనథ్ మండలం లోని శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసి న జైనథ్, బోరజ్, సాత్నాల, బేల మండలాల లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆడి షన్స్ , కొత్త రేషన్ కార్డులు జైన థ్ మండలం లో 147, బోరజ్ మండలంలో 50, సాత్నాల మండలంలో 37, బేల మండ లంలో 20 మొత్తం 254 రేషన్ కార్డులు అందజేయడం జరుగు తుందని అన్నారు. కొంతమంది లబ్దిదారులకు జిల్లా కలెక్టర్, శా సన సభ్యులు రేషన్ కార్డుల ప త్రాలను అందజేశారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అంద జేస్తుంద ని అన్నారు.సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి, మహిళల ను కోటీశ్వరులు చేయాలన్న ప్ర భుత్వ దృఢ సంకల్పాన్ని ముం దుకు తీసుకెళ్లడానికి ఎన్నో కా ర్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నదని అన్నారు. రే షన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించు కోవాలని,రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఎవరైనా చనిపోయి న లేదా రేషన్ కార్డులలో పేర్లు తప్పుగా నమోదై ఉంటే స్వ చ్ఛందంగా వారి పేర్లు తీసివే యించాలని కోరారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభు త్వం అందించే సంక్షేమ పథకా లు అర్హులకు అందేలా కృషి చే యాలని, ప్రభుత్వాలు అందిం చే పథకాలు లబ్ధి దారులకు చే కూరాలని అన్నారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, ఆర్డీఓ స్రవంతి, సివిల్ సప్లయ్ అధికా రి వాజిద్, మండలాల ఎమ్మా ర్వో తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డులతోనే సంక్షేమ పథకాలు ముడిపడి ఉన్నాయి

**శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 29, (ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లా లోని లక్ష్మణచందా మండల కేంద్రంలో గల ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులు పొందిన లబ్ధిదా రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు దరఖాస్తులు చేసుకున్న వెంట వెంటనే అధికా రులు దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారికి రేషన్ కార్డులను ఇవ్వాలన్నారు. రేషన్ డీలర్లంతా నెల నెల ప్రజలకు సమయానికి బియ్యాన్ని అందివ్వాలి అన్నారు. రేషన్ కార్డులతోనే ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ముడిపడి ఉన్నాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల వల్ల పేదలు గౌరవప్రదంగా బతికేందుకు అవకాశం లభిస్తుందని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. అన్ని పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికమని, ఈ నూతన రేషన్ కార్డులతో ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్తు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ తదితర పథకాలకు అర్హత లభిస్తుందని ఆమె తెలిపారు. రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పేదలకు నాణ్యమైన సన్నబియాన్ని అందిస్తుందని చెప్పారు. లక్ష్మణచందా మండలానికి సంబంధించి 613 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 1517 రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు అదనంగా చేర్పులు జరిగినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మండల ప్రత్యేక అధికారి అంబాజీ, తాసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్, రేషన్ కార్డుల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికే నూతన రేషన్ కార్డులు

**భీంపూర్ లో లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ**


**పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్**



**ఆదిలాబాద్ బ్యూరో జులై 29, (ప్రజాజ్యోతి)** అర్హులైన పేద ప్రజలందరికి ప్రభుత్వం రేషన్ కార్డులు అంద జేస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మంగళవారం భీంపూర్ మండ లంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ నియోజకవర్గం శాసన సభ్యులు అనిల్ జాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డుల పత్రాలను అంద జేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల కొరకు ప్రజలు గత పదే ళ్లుగా ఎదురుచూస్తున్న నేప థ్యంలో ఈ నెల 24 నుండి ఆ డిషన్స్, కొత్త రేషన్ కార్డుల ను పంపిణీ చేస్తున్నదని ఆగస్టు వ రకు ఈ పంపిణీనిర్వహించడం జరుగుతుందన్నారు. శాసన సభ్యులు అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఆర్హులైన ఆడిష న్స్, కొత్త రేషన్ కార్డులు వివిధ గ్రామాల్లో 200 మంది లబ్ధి దా రులకు రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందన్నా రు. రేషన్ కార్డులు ఉంటేనే ప్ర భుత్వ సంక్షేమ పథకాలు అం దుతాయనే అపోహ ఉండకూ డదని అన్నారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా కేజీబీవీ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి, ఆర్డిఓ స్రవంతి, డిఎస్ఓ వాజిత్ ఆలీ, ఎమ్మా ర్వో నలందా ప్రియ, తదితరు లు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల పంచమి

**నార్నూర్ జులై 29 (ప్రజా జ్యోతి)** మండలంలోని చోర్ గామ్‌లో ఉన్న పుణ్య క్షేత్రం శివాలయం మందిరంలో నాగుల పంచమి సందర్భంగా పుట్టలు పాలు పోసి ప్రత్యేక పూజలు చేసిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ దంపతులు, శివాలయ పీఠాది, పతి జాదవ్ శ్రీరాం మహారాజ్ ఆశీస్సులు పొందారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా ప్రజలందరికీ నాగుల పంచమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ శ్రీరాం నాయక్, పోక్స్ చైర్మన్ సురేష్ ఆడే,రెడ్డి నాయక్ సయ్యద్ ఖాసిం రమేష్ నాయక్ రాథోడ్ రాజేష్ అర్జున్, ప్రలాద్, ఉత్తం సేరు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**జైనూర్ జూలై 29, (ప్రజా జ్యోతి)** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. మంగళవారం జిల్లాలోని జైనూర్ మండలం ఉషేగాం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, పారిశుధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, విద్యా బోధన, వసతి సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ఇప్పటినుండే సాధన చేసే విధంగా ఉపాధ్యాయులు కార్యచరణ ప్రకారం విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు

## కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూలై 29 (ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ కొమరం భీమ్ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే 3 నెలల కాలంలో రీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని కొమరం భీమ్ జిల్లాలో భారీ వర్షాలు కురిసినందున రీజనల్ వ్యాధులు మలేరియా డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు ప్రభుత్వం ఆసుపత్రులలో ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ మాట్లాడుతూ కొమరం భీమ్ జిల్లా పర్యటనలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు సందర్శించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రులలో జ్వర వార్డులలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది, మందుల వివరాలు ల్యాబ్ లలో చేస్తున్న వైద్య పరీక్షలు వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం, పారిశుధ్య నిర్వహణ, ఇప్పటి వరకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి నమోదైన కేసుల వివరాలు, జ్వర పీడితులకు అందిస్తున్న వైద్య చికిత్సల వివరాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో కొమరం భీమ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు చెన్న కేశవ్, వైద్యులు పాల్గొన్నారు

## నాగోబాను దర్శించుకున్న

# టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ క్క





**ఆదిలాబాద్ బ్యూరో జూలై 29, (ప్రజా జ్యోతి)** ఆదివాసీల ఆరాధ్య దైవం నా గోభా ఆలయాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క దర్శించుకున్నారు. మంగళవారం నాగుల పంచమి సందర్భంగా కేస్లాపూర్ నాగో బా ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేశారు. నాగోబాకు మొక్కులు చెల్లించుకున్నారు. మెస్రం వంశీయు లతో సమావేశమై ఆలయ అభివృద్ధిపై చర్చించారు. ఆదివా సుల సమస్యలు పరిష్కరించే దిశగా సీఎం రేవంత్ రెడ్డి నాయ కత్వంలో కాంగ్రెస్ ప్రభు త్వం కృషి చేస్తుందని, నాగోబా జాతర అభివృద్ధి కోసం పాటు పడతామన్నారు. సుగుణక్క వెంట ఆలయ చైర్మన్ ఆనంద్ రావు పాటేల్, మెస్రం వెంకట్ రావు పటేల్, కోసేరావు పటేల్, సంతోష్, రాంకిషన్, వినోద్ తదితరులు ఉన్నారు.

## నాగుల పంచమి సందర్భంగా ఆలయాలను

# దర్శించుకున్న ఎమ్మెల్యే అనిల్ జా దవ్



**ఇచ్చోడ రూరల్, జూలై 29, (ప్రజా జ్యోతి)**నాగుల పంచమి పండుగ సం దర్భంగా మంగళ వారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పలు ఆలయాలను సందర్శించి ప్ర త్యేక పూజలు చేశారు.ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మ పురా తన శివాలయంలో శ్రీ మల్లి ఖార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్ నేరడిగొండ మండలంలోని కుంటాల రోడ్డు సమీపంలో ఉన్న శివాలయాన్ని దర్శించు కొని పూజలు చేశారు. అనంత రం బోథ్ %అ% రోడ్డు వద్ద ఉన్న పు రాతన పుట్టలో పాలు పోసి ప్ర త్యేక పూజలు చేశారు. అనం తరం బోథ్ ని యోజకవర్గ ప్రజ లకు నాగుల పంచమి శు భా కాంక్షలు తెలిపారు.

# ఇన్స్ పైర్ లో అత్యధిక నామినే షన్ లకు ఉపాధ్యాయులు కృ షి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 29, (ప్రజా జ్యోతి)** ఇన్స్పైర్ లో అత్యధిక నామి నేషన్ లు చేయించే లా ఉపా ధ్యాయులు కృషి చేయాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశిం చారు. ఈ సందర్భంగా ఇన్స్పై ర్ పోస్టర్లను కలెక్టర్ సమావేశం మందిరంలో సోమవారం ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సాలోని చా బ్రా, జిల్లా విద్యాధికారి శ్రీనివా స్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి ఆ రె భాస్కర్, సెక్టోరియల్ అధికా రులు రఘురమణ, శ్రీకాంత్ గౌడ్, జిల్లా ఇంటర్మీడియట్ అ ధికారి, మండల విద్యాధికారు లు, ప్రధానోపాధ్యాయులు పా ల్గొన్నారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశా ల నుంచి దరఖాస్తులు చివరి తేదీ 15 సెప్టెంబర్ లోపు చే యించేలా చొరవ తీసుకోవాల ని ప్రధానోపాధ్యాయులను కోరారు.

# ఖానాపూర్ సర్వోదయ సంకల్ప పాదయాత్ర విజయవంతం చేయాలి

## రాసమళ్ళ అశోక్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్



**ఖానాపూర్ జూలై 29( ప్రజా జ్యోతి )** ఉమ్మడి జిల్లాతో పాటు ఖానాపూర్ నియోజకవర్గం లో ఆగస్టు3, 4 తేదీల్లో జరిగే మీనాక్షి నటరాజన్ పాదయాత్ర శ్రమదానం కార్య కర్తల సమావేశం విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాస మల్ల అశోక్ ప్రకటనలో కోరారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పిసిసి మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జూలై 31 నుండి రంగారెడ్డి పరిగిలో ప్రారంభం కానున్న పాదయాత్ర శ్రమదానం చేయాలనే దానికి సర్వోదయ సంకల్ప పాదయాత్ర తో ప్రజల వద్దకు కాంగ్రెస్ కార్యక్రమం చేస్తుందని దీనికి సంబంధించిన విషయాల గురించి ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారని అన్నారు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం మండల్ కమిటీ ఏర్పాటు నామినేటెడ్ పదవుల పై సమీక్ష నిర్వహించారని అదే విధంగా ఖానాపూర్ లో సర్వోదయా సంకల్ప పాదయాత్ర తోపాటు శ్రమదానం కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు ఉమ్మడి జిల్లా పాదయాత్రలో పాల్గొనే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు కనుక ఎమ్మెల్యే పోజు పటేల్ సూచించారని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న ప్రజా ప్రభుత్వం పాదయాత్ర ఖానాపూర్లో విజయవంతం చేయాలని కోరారు.